APTEL/26/A4269

# అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ శుక్రవారం 03, జులై 2026 సంపుటి: 01 సంచిక :38 పేజీలు : 04 వెల: 2-00/-


## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి నారా లోకేశ్

2వ పేజీలో

- తిరుప్పావడ సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు
- టీటీడీ అధికారులు ఘన స్వాగతం

తిరుమల, జూలై 2 : ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ గురువారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి చేరుకున్న





2లో

## భారత్‌పై పెట్టుబడుల ఆసక్తి

- పారిస్‌లో నిర్మలా సీతారామన్ భేటీ
- బ్యాంకింగ్ రంగంపై చర్చ

పారిస్, జూలై 2 : కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో బీఎన్‌పీ పరిబాస్ కార్పొరేట్ అండ్ ఇన్‌స్టిట్యూషనల్ బ్యాంకింగ్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ యాన్ జెరార్డిన్‌తో సమావేశమయ్యారు. భారత్‌లో పెట్టుబడి అవకాశాలు, బ్యాంకింగ్ రంగంలో సంస్కరణలు, డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఇరువురు విస్తృతంగా చర్చించారు.

## వికసిత్ భారత్ ఉపాధి మిషన్‌కు శ్రీకారం

- తిరుపతిలో పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యమన్న నాయకులు

తిరుపతి, జూలై 2: తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ముక్కావారిపల్లెలో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంయుక్తంగా ప్రారంభించారు.



2లో

## పార్టీ బలోపేతమే లక్ష్యం: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



2లో

- తిరుపతిలో రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశం
- బూత్ స్థాయి నుంచి పార్టీ విస్తరణపై దిశానిర్దేశం

తిరుపతి, జూలై 2: పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతిలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇన్‌ఛార్జిల సమావేశం ఉత్సాహభరితంగా జరిగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, సంస్థాగత విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి ఆంధ్రప్రదేశ్‌లో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి బీజేపీ జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి ఎన్. మధుకర్, ఎంపీలు పాకా వెంకట సత్యనారాయణ, సీఎం రమేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో పాటు పలువురు సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. పార్టీ విస్తరణకు సంబంధించిన వ్యూహాలపై సమగ్రంగా చర్చించారు.

## గ్రామీణాభివృద్ధిలో ఏపీని అగ్రగామిగా నిలుపుతాం: పవన్ కల్యాణ్

- వీబీజీ రామ్‌జీతో గ్రామాలకు కొత్త ఊపు
- కేంద్ర సహకారంతో గ్రామీణాభివృద్ధికి వేగం

తిరుపతి జిల్లా, జూలై 2 : ఆంధ్రప్రదేశ్‌ను గ్రామీణాభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ముక్కావారిపల్లెలో నిర్వహించిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ (వీబీజీ రామ్‌జీ)' పథకం ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర సహాయ మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాశ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, గ్రామీణ భారత అభివృద్ధే దేశ భవిష్యత్తుకు పునాది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఆంధ్రప్రదేశ్ గ్రామాలకు కొత్త అభివృద్ధి దిశను చూపిస్తున్నామని తెలిపారు. వీబీజీ రామ్‌జీ నిధుల కేటాయింపులో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌కు మూడో స్థానం లభించడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు.కొత్త పథకం ద్వారా ఉపాధి హామీ పనిదినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడం వల్ల గ్రామీణ కార్మికులకు అదనంగా 25 రోజుల ఉపాధి లభిస్తుందని పవన్ కల్యాణ్ తెలిపారు.



## మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన

అనంతపురం, జూలై 02, అనంతసూర్య : బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, అనంతపురంలో నేడు "మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నివారణ" అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సేల్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ బి. హనుమంతు హాజరై విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం యువత శారీరక, మానసిక, సామాజిక జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని విద్యపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు.




2వ పేజీలో



2లో

## అమరావతిపై గందరగోళం సృష్టిస్తున్న జగన్ వ్యాఖ్యలు

- అభివృద్ధి, విధ్వంస రాజకీయాల మధ్యే పోటీ: సోమిరెడ్డి
- రాజధానిపై అనిశ్చితి సృష్టించడం రాష్ట్రానికి నష్టం

అమరావతి, జూలై 2 : అమరావతి రాజధానిపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా గందరగోళంగా ఉన్నాయని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. ఒకప్పుడు అమరావతికి మద్దతు తెలిపిన జగన్, అనంతరం మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకొచ్చారని గుర్తు చేశారు.

## జూపల్లి కోసం ఎదురుచూశాం రాలేదు: కేటీఆర్

- గన్‌పార్క్ వద్ద చర్చకూ సిద్ధమని ప్రకటన
- పోలీసుల తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ విమర్శలు

హైదరాబాద్, జూలై 2: రాష్ట్ర అప్పుల అంశంపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ మంత్రులు వెనక్కి తగ్గారని




## జులై 20లోపు నీట్-యూజీ రీ-ఎగ్జామ్ ఫలితాలు

- వేగంగా మూల్యాంకన ప్రక్రియ.. ఎంబీబీఎస్ ప్రవేశాలకు ఆటంకం లేదన్న ఎన్‌టీఏ
- 10 వేల అభ్యంతరాల పరిశీలన అనంతరం తుది ఫలితాలు

న్యూఢిల్లీ, జూలై 2 : నీట్-యూజీ రీ-ఎగ్జామ్ ఫలితాలను జులై 20లోపు విడుదల చేయనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) వెల్లడించింది. ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 3న నిర్వహించిన పరీక్షను రద్దు చేసిన అనంతరం జూన్ 21న మళ్లీ పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఫలితాల విడుదలకు సంబంధించిన ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని ఎన్‌టీఏ సీనియర్ అధికారులు తెలిపారు.



2లో

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు త్వరలో టెండర్లు

- లక్ష ఇళ్ల నిర్మాణానికి స్థల సేకరణ తుది దశలో
- 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా తొలి విడత పనులు




2వ పేజీలో

# జులై 20లోపు నీట్-యూజీ రీ-ఎగ్జామ్ ఫలితాలు

(మొదటి పేజీ తర్వాత)

అయితే ఫలితాల విడుదలకు సంబంధించి ఖచ్చితమైన తేదీని మాత్రం ఇంకా ప్రకటించలేదు. రీ-ఎగ్జామ్ అనంతరం జూన్ 25న ఎన్‌టీఏ ప్రొవిజనల్ ఆన్సర్ కీని విడుదల చేసింది. అభ్యర్థులు తమ అభ్యంతరాలను జూన్ 28 వరకు నమోదు చేసుకునే అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా దాదాపు 10 వేల అభ్యంతరాలు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ప్రతి అభ్యంతరాన్ని నిపుణుల కమిటీ విడివిడిగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనుందని తెలిపారు. ప్రతి ప్రశ్నపై అభ్యంతరం నమోదు చేయడానికి రూ.200 ఫీజు నిర్ణయించినట్లు ఎన్‌టీఏ పేర్కొంది. అభ్యర్థి చేసిన అభ్యంతరం సరైందని తేలితే చెల్లించిన ఫీజును తిరిగి చెల్లిస్తామని వెల్లడించింది. నిపుణుల పరిశీలన పూర్తైన అనంతరం తుది ఆన్సర్ కీని విడుదల చేసి, దాని ఆధారంగానే ఫలితాలను ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు. ఫలితాలు వెలువడిన వెంటనే మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ) దేశవ్యాప్తంగా 15 శాతం ఆల్ ఇండియా కోటా సీట్లతో పాటు ఎయిమ్స్, జిప్‌మర్, కేంద్ర విశ్వవిద్యాలయాలు, డీమ్డ్ విశ్వవిద్యాలయాల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేయనుంది. అనంతరం ఆయా రాష్ట్రాలు తమ పరిధిలోని 85 శాతం రాష్ట్ర కోటా సీట్లకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించనున్నాయి. ఎంబీబీఎస్ ప్రవేశ ప్రక్రియలో ఎలాంటి జాప్యం ఉండదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. కౌన్సెలింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా తొలి సంవత్సరం ఎంబీబీఎస్ తరగతులను నిర్ణీత సమయంలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని సూచించారు. నీట్-యూజీ రీ-ఎగ్జామ్‌కు హాజరైన విద్యార్థులు ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూ-స్తున్నారు. తుది ఆన్సర్ కీ, ఫలితాల విడుదల అనంతరం ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కానుండటంతో వైద్య విద్యలో చేరాలనుకునే వేలాది మంది అభ్యర్థులకు ఈ ఫలితాలు కీలకంగా మా-రనున్నాయి.

# జూపల్లి కోసం ఎదురుచూశాం.. రాలేదు: కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కోసం తెలంగాణ భవన్‌లో ప్రత్యేకంగా కుర్చీ వేసి ఎదురుచూశామని, శాలువాతో సన్మానించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ ఆయన రాలేదని విమర్శించారు. ప్రభుత్వం చర్చకు ముందుకు రావాలని మరోసారి సవాల్ విసిరారు. గన్‌పార్క్ వద్ద చర్చకు రావడానికి కూడా తాము సిద్ధంగా ఉన్నామని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజల ముందే వాస్తవాలు చర్చించేందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. బహిరంగ వేదికపై చర్చ జరిగితే నిజాలు ప్రజలకు తెలుస్తాయని పేర్కొన్నారు. తాము గన్‌పార్క్‌కు వెళ్లేందుకు బయలుదేరిన సమయంలో పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారని కేటీఆర్ ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా తమ అభిప్రాయాలను వెల్లడించే అవకాశాన్ని ప్రభుత్వం హరించిందన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో తాము ఎదురుచూస్తే కాంగ్రెస్ నాయకులు మాత్రం రాలేదని కేటీఆర్ అన్నారు. చర్చకు సిద్ధమని ప్రకటించిన తర్వాత వెనక్కి తగ్గడం సరైన విధానం కాదన్నారు. ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికార పార్టీపై ఉందని వ్యాఖ్యానించారు.

# వికసిత్ భారత్ ఉపాధి మిషన్‌కు శ్రీకారం

(మొదటి పేజీ తర్వాత)

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడం, పేద కుటుంబాల జీవనోపాధిని బలోపేతం చేయడం, స్వయం ఉపాధికి ప్రోత్సాహం కల్పించడమే ఈ మిషన్ ప్రధాన లక్ష్యమని నాయకులు తెలిపారు. కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణాభివృద్ధికి కొత్త ఊపు తీసుకొస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు వీబీజీ రామ్‌జీ జాబ్ కార్డులను ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి, ఉప ముఖ్యమంత్రి అందజేశారు. ఈ కార్డుల ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మరింత విస్తరించడంతో పాటు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సులభంగా అందుతాయని తెలిపారు. గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం వీబీజీ రామ్‌జీ పథక సమాచార పుస్తకాన్ని, వ్యాసాల సంకలనాన్ని, మిషన్‌కు సంబంధించిన ప్రత్యేక డిజిటల్ పోర్టల్‌ను ఆవిష్కరించారు. పథకానికి సంబంధించిన అన్ని వివరాలు, సేవలు, దరఖాస్తు ప్రక్రియను ప్రజలకు ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సేవల పంపిణీని మరింత సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో స్వ-యం ఉపాధి, వ్యవసాయ అనుబంధ రంగాలు, మహిళా సంఘాల సాధికారత, యువతకు నైపుణ్య శిక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైతేనే రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని, అందుకోసం కేంద్ర ప్రభుత్వం సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ఉపాధి కల్పనతో పాటు మౌలిక వసతుల కల్పన, నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ సేవల విస్తరణపై ప్రభుత్వం దృష్టి సారించిందని నాయకులు పేర్కొన్నారు.

# మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన

(మొదటి పేజీ తర్వాత)




మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేస్తోందని, ఎన్‌డీపీఎస్ చట్టం కింద నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి నైతిక విలువలతో కూడిన జీవనం సాగించాలని, సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి డా. డి. వెంకటనారాయణ, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ చైర్మన్ డాక్టర్ కిషోర్ పల్లె మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతను అలవరుచుకొని మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని ఆకాంక్షించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి నారా లోకేశ్

(మొదటి పేజీతర్వాత)

ఆయనకు తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ఆలయంలోకి తీసుకెళ్లారు. అనంతరం మంత్రి నారా లోకేశ్ తిరుప్పావడ సేవలో పాల్గొని శ్రీవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు మంత్రి నారా లోకేశ్‌కు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం టీటీడీ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందించి సత్కరించారు. ఆలయ మర్యాదల ప్రకారం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి లోకేశ్ వెంట శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీ-ర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దర్శనంలో పాల్గొన్నారు. అలాగే శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి తదితరులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీటీడీ అధికారులు ఆలయంలో జరుగుతున్న సేవలు, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై మంత్రికి వివరించారు. భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చేపడుతున్న చర్యలను ఆయన అభినందించారు. దర్శనానికి వచ్చిన భక్తులు కూడా మంత్రి లోకేశ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక పూజలు ముగిసిన అనంతరం మంత్రి నారా లోకేశ్ ఆలయం నుంచి బయలుదేరారు. రాష్ట్ర ప్రజలందరికీ శ్రీవారి అనుగ్రహం లభించాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యం: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేయాలని, మండల కమిటీల ఏర్పాటును వేగవంతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని పీవీఎన్ మాధవ్ సూచించారు. రాష్ట్రంలోని 14 వేల గ్రామాల్లో పార్టీ జెండా రెపరెపలాడేలా అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని, కార్యకర్తలకు త్వరలో ప్రత్యేక శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు పీవీఎన్ మాధవ్ తెలిపారు. పార్టీ కార్యకలాపాలు, సమాచారం అందుబాటులో ఉండేలా ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించనున్నట్లు వెల్లడించారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పార్టీని మరింత ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. ఈ నెల 6న భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని నాయకత్వం సూచించింది. రాష్ట్రంలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసి ప్రజల విశ్వాసాన్ని సంపాదించే దిశగా కార్యకర్తలు కృషి చేయాలని పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

# గ్రామీణాభివృద్ధిలో ఏపీని అగ్రగామిగా నిలుపుతాం: పవన్ కల్యాణ్

(మొదటి పేజీ తర్వాత)

వ్యవసాయ సీజన్‌లో రైతులకు కూలీల కొరత లేకుండా 60 రోజులపాటు పనులకు విరామం కల్పించడం కూడా రైతులకు మేలు చేస్తుందని పేర్కొన్నారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం రూ.7,700 కోట్లు కేటాయించగా, రాష్ట్ర వాటాతో కలిపి మొత్తం రూ.12,845 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. గత రెండేళ్లలో కేంద్ర సహకారంతో గ్రామీణాభివృద్ధి రంగంలో అనేక పనులు చేపట్టామని పవన్ కల్యాణ్ చెప్పారు. రూ.16,695 కోట్ల వ్యయంతో వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, గోకులాలు, పశువుల నీటి తొట్టెలు, గిరిజన గ్రామాలకు రహదారులు, ఉద్యాన పంటల అభివృద్ధి వంటి కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 55 కోట్లకు పైగా పనిదినాలు కల్పించినట్లు వెల్లడించారు. స్వచ్ఛ రథాలు, మ్యాజిక్ డ్రెయిన్ల ద్వారా గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచామని, ఈ నమూనాలు జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందాయని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో 10 వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారులు, 15 వేల కిలోమీటర్ల సీసీ, బీటీ రోడ్లు, 500 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన ఉపాధి, మౌలిక వసతులు, జీవన ప్రమాణాలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# భారత్‌పై పెట్టుబడుల ఆసక్తి

(మొదటి పేజీ తర్వాత)

ఈ సందర్భంగా యాన్ జెరార్డిన్ మాట్లాడుతూ ప్రపంచ పెట్టుబడి నిధులు భారత్‌ను విశ్వసనీయ పెట్టుబడి గమ్యస్థానంగా చూస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల నిర్మాణంలో భారత్ సాధించిన పురోగతి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు. సాంకేతికత ఆధారిత సేవల విస్తరణ పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచుతోందని పేర్కొన్నారు. సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో భాగంగా బ్యాంకింగ్ రంగ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు వివరించారు. బ్యాంకింగ్ రంగాన్ని మరింత బలోపేతం చేసి ప్రపంచ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. బ్యాంకింగ్ రంగ సంస్కరణలకు సంబంధించి కమిటీకి అవ-సరమైన సూచనలు, సలహాలను అందించాలని యాన్ జెరార్డిన్‌ను కేంద్ర మంత్రి కోరారు. డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు, అకౌంట్ అగ్రిగేటర్ వ్యవస్థలను మరింత విస్తృతంగా అమలు చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఇవి కీలకంగా మారనున్నాయని పేర్కొన్నారు. భారత్‌లో పారదర్శక విధానాలు, వేగవంతమైన డిజిటల్ సేవలు, స్థిరమైన ఆర్థిక వ్యవస్థ విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని సమావేశంలో చర్చించారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నిర్మలా సీతారామన్ వివరించారు. భారత్‌లో దీర్ఘకాలిక పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు త్వరలో టెండర్లు

(మొదటి పేజీ తర్వాత)

హైదరాబాద్, జూలై 2 : క్యూర్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాంతాల్లో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే టెండర్లు పిలవనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూడు కార్పొరేషన్ల పరిధిలో చేపట్టనున్న ఈ ప్రతిష్ఠాత్మక గృహ నిర్మాణ కార్యక్రమానికి అవసరమైన స్థల సేకరణ తుది దశకు చేరుకుందని, మరో రెండు నుంచి మూడు రోజుల్లో నిర్మాణ పనులకు శ్రీకారం చుడతామని వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లోని గోషామహల్, నాంపల్లి నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు రాజాసింగ్, నవీన్ కుమార్ యాదవ్, గణేష్, జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించిన పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం పేదల గృహ కలను సాకారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు. మొదటి విడతలో క్యూర్ పరిధిలోని 19 శాసనసభ నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఒక్కో నియోజకవర్గంలో 500 నుంచి 1000 ఇళ్ల వరకు నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. అనంతరం రెండో, మూడో విడతల్లో మరిన్ని ఇళ్లను మంజూరు చేసి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అందజేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే ఒక్కో నియోజకవర్గానికి 5,500 వరకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించినట్లు గుర్తు చేశారు. పట్టణ ప్రాంతాల్లో ఎకరా భూమి విలువ రూ.100 కోట్ల నుంచి రూ.200 కోట్ల వరకు ఉన్నప్పటికీ, భూముల విలువను పక్కనపెట్టి అదే ప్రాంతంలో పేదలకు ఇళ్లు నిర్మించి వారి పేరిట పట్టాలు అందజేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పేదలను నగర శివార్లకు తరలించే విధానాన్ని ప్రభుత్వం అనుసరించదని, వారి జీవనోపాధికి సమీపంలోనే గృహాలు కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు..

# అమరావతిపై గందరగోళం సృష్టిస్తున్న జగన్ వ్యాఖ్యలు

(మొదటి పేజీ తర్వాత)

ఇప్పుడు మరోసారి కొత్త నినాదాలతో ప్రజలను అయోమయంలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి, విధ్వంస రాజకీయాల మధ్యే అసలు పోటీ జరుగుతోందని వ్యాఖ్యానించారు. అమరావతిలో ఇప్పటికే వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయని సోమిరెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలతో పాటు జాతీయ బ్యాంకులు, విద్యాసంస్థలు, ప్రైవేట్ కంపెనీలు రాజధానిలో ఏర్పాటవుతున్నాయని చెప్పారు. క్వాంటమ్ వ్యాలీ, కృత్రిమ మేధస్సు విశ్వవిద్యాలయం, జాతీయ డిజైన్ సంస్థ, అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు అమరావతికి రావడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో రాజధానిపై అనిశ్చితి సృష్టించడం రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమని సోమిరెడ్డి అన్నారు. అమరావతి కోసం రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చి త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం రూ.57,821 కోట్ల విలువైన 97 అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, వాటిని వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అమరావతి కేవలం ఒక నగరం కాదని, ఐదు కోట్ల మంది ఆంధ్రుల ఆకాంక్ష అని సోమిరెడ్డి పేర్కొన్నారు. రైతుల భవిష్యత్తు, ప్రజల ఆస్తులను దెబ్బతీసే విధంగా రాజధానిపై వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే రాజకీయాలకు దూరంగా ఉండాలని వైఎస్ జగన్‌కు సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపైనే దృష్టి సారించిందని ఆయన తెలిపారు.

# అంకితభావంతో సేవలందిస్తేనే గుర్తింపు: డీపీఆర్వో బాలకొండయ్య



అనంతపురం, జూలై 2  అనంత సూర్య :విధి నిర్వహణలో అంకితభావం, నిబద్ధతతో పనిచేసే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి బాలకొండయ్య అన్నారు.జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం సేవలందించి ఇటీవల పదవీ విరమణ చేసిన బత్తల ఆంజనేయులను అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా బాలకొండయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజ ప్రక్రియేనని, అయితే ఉద్యోగ జీవితంలో అందించిన సేవలే శాశ్వత గుర్తింపును తీసుకువస్తాయని పేర్కొన్నారు. విధుల్లో సమయపాలన, అంకితభావంతో పనిచేసిన ఆంజనేయులు సమాచార శాఖ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు.ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాలు, మీడియా సమన్వయంలో ఆయన బాధ్యతాయుతంగా వ్యవహరించి శాఖకు మంచి సేవలందించారని తెలిపారు. సహోద్యోగులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అందరికీ సహకారం అందించారని అన్నారు.అనంతరం ఆంజనేయులను శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఆర్వో ఫక్రుద్దీన్, సూర్యనారాయణరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రభావతి, టైపిస్టులు సుహాసిని, దామోదర్ రెడ్డి, అసిస్టెంట్ చాంద్ భాషా, కార్యాలయ సిబ్బంది కోటప్ప, కిరణ్, కమల్, రాజారావు, భాస్కర్, కాసిం, అమ్మని, శైలజ, గంగా తదితరులు పాల్గొన్నారు.

# 'శ్రీవెన్'తో.. కాసుల కమిట్‌మెంట్




- అక్రమ వసూళ్లదారులకు మద్దతుగా జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు
- అడుగడుగునా ప్రజల ప్రాణాలతో చెలగాటం
- చోద్యం చూస్తున్న జిల్లా కలెక్టర్, ముఖ్య ప్రజా ప్రతినిధులు
- అంతంత మాత్రంగానే ల్యాబ్‌లు, ఆసుపత్రుల నుండి బయో మెడికల్ వేస్ట్ సేకరణ
- నో స్టాక్ పాయింట్ ? చెత్తలోకే పలుచోట్ల బయో మెడికల్ విషం!
- కాంట్రాక్టుదారుడుకి తెలుగు నేతల మద్దతుపై సర్వత్రా విమర్శలు

**అనంతపురం, జులై 2 అనంత సూర్య :**

బయో మెడికల్ వ్యర్థాలు చాలా ప్రమాదకరం. ఆ వ్యర్థాలు ప్రజల ప్రాణాలకు ప్రమాదమని ప్రభుత్వం గుర్తించే సేకరించి రూపు మాపే గురుతర బాధ్యతలను ఓ కాంట్రాక్ట్ సంస్థకు అప్పగించింది. అప్పగించడం అంటే.. ఆశామాషీగా కాదండోయ్ ఆ సంస్థ ఓ సర్టిఫికెట్ కూడా జారీ చేస్తుందట. ఆ సర్టిఫికెట్ లేనిదే ఏ ఆసుపత్రికైనా.. ల్యాబ్‌కైనా.. నిర్వహణ అనుమతుల నిరాకరణ అన్నది అక్షర సత్యం. అదే ఆ సంస్థకు వజ్రా యుధంగా మారింది. పోలీసులకు ఎఫ్ఐఆర్ ఏవిధంగా ఆయుధ మో, అదేవిధంగా ఆ సంస్థ జారీ చేసే సర్టిఫికెట్ కూడా ఆ రేంజ్ లోనే భావిస్తుంది. అక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు జీవోకు విరుద్ధంగా వసూళ్లకు పాల్పడుతూ.. చర్యలు తీసుకోవాల్సిన అధికారులను, ముఖ్య పాలకులను సైతం కాసుల కమిట్మెంట్‌తో కాంప్రమైజ్ చేస్తూ.. మూడు ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన ల్యాబ్‌లు, ఆసుపత్రుల నుండి అడిగినప్పుడు మాత్రమే అంతంత మాత్రంగా బయో మెడికల్ వేస్ట్‌ను సేకరిస్తూ ఎలాంటి స్టాక్ పాయింట్ లేకుండా మూడు ఉమ్మడి జిల్లాల్లోనూ సేకరించిన వ్యర్థాలను ఏ పరిధిలో ఆ పరిధికి సంబంధించిన మున్సిపల్, పంచాయతీల చెత్తలోకే మిలితం చేస్తూ భారీగా అక్రమ వసూళ్లకు 'శ్రీ వెన్' సంస్థ పాల్పడుతోందని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం.

### శ్రీవెన్ అక్రమ వసూళ్లలో వాటాలు ఎవరికి ?

మహానగరం విజయవాడలోనే అది కూడా నిబద్ధత, ఖచ్చితత్వంగా పని చేస్తున్న ఓ సంస్థ బయో మెడికల్ వేస్ట్ సేకరణ కుగాను ప్రతి నెల రూ.788 మాత్రమే వసూలు చేస్తుండగా, ఉమ్మడి అనంతపురం, ఉమ్మడి కడప, ఉమ్మడి కర్నూలు జిల్లాలకు సంబంధించి ల్యాబ్‌లతో ప్రతి నెల శ్రీ వెన్ వసూలు చేస్తున్నది ఎంతో మీకు తెలుసా.. అక్షరాల రూ.1575 అక్రమ అదనపు వసూళ్లకు పాల్పడుతుంది. ఇదేకాక ఏడాదికి సంబంధించిన మొత్తాన్ని ఏ జిల్లాలో లేనివిధంగా అడ్వాన్స్ పేరుతో వసూలు చేస్తూ ఉండడం గమనార్హం. ఇదే విషయంపై పలు దినపత్రికల మీడియా బృందం ఆ సంస్థ ప్రతినిధులను వివరణ కోరగా.. ఆ జిల్లాలలో మాదిరిగా ఈ జిల్లాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు లేరని, తమ పని సాఫీగా సాగాలంటే.. వారందరిని కూడా మరోలా చూసుకోవాల్సిందేనని, అందువల్లే తాము ఈ మొత్తాలు వసూలు చేస్తున్నామని, ఈ విష యం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జిల్లా అధికారులకు కూడా బాగా తెలుసని, అందువల్లే వారు వీరని తేడా లేకుండా.. ముఖ్య ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల నుండి కూడా తమకు సంపూర్ణ మద్దతు లభిస్తోందని ఆ సంస్థ ప్రతినిధులు బాహాటంగా చెబుతూ ఉండడం విశేషం.

ఇదే విషయంపై **కనీసం ఆ శ్రీ వెన్ సంస్థ స్టాక్ పాయింట్ కూడా నిర్వహించడం లేదన్న విషయాన్ని జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శశికళను వివరణ కోరగా..** అవునా ! తమకు తెలియదే.. ఓసారి ఆ సంస్థ ప్రతినిధులతో ఆరా తీస్తాను, తీసుకున్న టెండర్ నిబంధన మేరకే వసూలు చేయాల్సి ఉంటుంది. ఆ ప్రకారమే ల్యాబ్‌లు, ఆసుపత్రుల నుండి ఖచ్చితంగా బయో మెడికల్ వేస్ట్‌ను సేకరించి, సేకరణ ఫీజును తెలిపిన విధంగానే వసూలు చేయాల్సి ఉందన్నారు. వసూళ్లలో ఎందుకింత వ్యత్యాసం ఉందని అడు గగా.. విజయవాడకు, అనంతపురంకు కొన్ని వ్యత్యాసాలు ఉన్నాయని, అందువల్లే వాళ్ళు వసూలు చేస్తున్నారేమో అన్నట్లుగా ఆ అధికారి ణి చెప్పడం పలు అను మానాలకు తావి చ్చేలా ఉంది. అసలు శ్రీవెన్ సంస్థ బయో మెడికల్ వేస్ట్ సేకరణ కు సంబంధించి తీసు కున్న అగ్రిమెంట్ ఏంటి ? ప్రస్తుతం చేస్తున్నది ఏంటి ? అంతంత మాత్రంగానే వ్యర్థాలను సేకరిస్తూ, కలిపేస్తున్నా.. జిల్లా ముఖ్య అధికారులు, ప్రజాప్రతినిధులు మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి, అసలు ఆ బయో మెడికల్ వ్యర్థాలను ఏమి చేయాలి ? ఏమి చేస్తున్నది ? కూడా మరో కథనంలో వివరించే ప్రయత్నం చేస్తాం.



మనీ మత్తు, నిద్రావస్థలో జోగుతున్న జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు.. శ్రీ వెన్ సంస్థతో కమిట్మెంట్ వ్యవహారాన్ని మరో కథనంలో వివరిస్తాం..





అనంత నగరంలోని ప్రధాన కాలువలలోకి బయో మెడికల్ వ్యర్థాలను మూడో కంటికి తెలియకుండా మిళితం చేస్తున్న శ్రీవెన్ సంస్థ



చూడండి ఎంత నిర్లక్ష్యమో తొలగించబడిన మనిషి అవయవాలు ఇలా ఎక్కడపడితే అక్కడ పడేస్తున్న దృశ్యాలు.

# హై.. బ్యాడ్ SCHOOL




- పేరుకే ఇంగ్లీష్ మీడియం.. పబ్లిసిటీ హై లెవెల్
- విద్యా నిబంధనలు తూచ్..!
- ఆదిలోనే తప్ప అడుగులు వేసిన ప్రతాప్‌కు పురస్కారాలా ?
- కంటికి రెప్పలా కాపాడుతున్న ఓ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్‌కు మంత్లీ మామూళ్లు
- అటువైపు వెళ్లకుండా విద్యాధికారులకు ఏడాదికోసారి సింగిల్ సెటిల్మెంట్ ?

**సీనియర్ పాత్రికేయులు రామాంజనేయులు/అనంతపురం, జులై 2 అనంత సూర్య :**

మాటలు ఆణిముత్యాలు.. ఆశించిన ఆ మనీ వసూళ్లు అయ్యేవరకు.. స్వాతిముత్యం సినిమాలో ఆణిముత్యం కమలహాసన్ లాగా ఆ పాఠశాలలో రైతులను మోసం చేయడం లక్ష్యంగా జీవించేస్తాడట. అది ఏవిధంగా అంటే.. ప్రభుత్వ విద్యాశాఖ నుండి ఒకలా అనుమతి తెచ్చుకొని మరోలా లేని పేరును కలుపుకొని విద్యను వ్యాపారంగా మార్చుకోవడంలో దిట్టగా తన పేరును సార్ధకం చేసుకుంటున్నాడట ఆ రెడ్డిగారు. ప్రభుత్వం నుండి వాస్తవానికి హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌గా అనుమతి తెచ్చుకొని, ఆ పాఠశాలను మొదటి నుండి ఎవరూ ప్రశ్నించ నంత వరకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ పేరుతో సోషల్ మీడియా అంతటా చలామణి అయ్యి ఓ రేంజ్‌లోనే పబ్లిసిటీ చేసుకున్నాడు. అక్కడి నుండే ఆ విద్యాసంస్థ నిర్వాహకుడి తొలి తప్పటడుగులు పడ్డాయి. లోలూరు ప్రాంతంలోని ఎందరో రైతులను మాయ మాటలతో మోసం చేశాడని తెలిసింది. విద్యా నిబంధనలకు విరుద్ధంగా భారీగా ఫీజులు వసూలు చేస్తూ హాస్టల్ కూడా అనధికారికంగా నిర్వహిస్తుండడం విశేషం. ఇక్కడ ఫీజులు రూ.50 వేల నుండి రూ.లక్షకు పైమాటే అని తెలిసింది. ఈ పాఠశాల యాజమాన్యం అన్నదాతలను ఏవిధంగా మోసం చేస్తారంటే.. తీయనైన మాటలతో అలా తమ వైపుకు తిప్పుకొని పాఠశాలలో చేర్పించుకుంటారట. పాఠశాలలోకి చేరిన వెంటనే.. అందుకోసం, ఇందుకోసం, వాటి కోసం, దీనికోసం.. అంటూ పలు రకాలుగా వసూళ్ల పర్వం కొనసాగిస్తూనే, పాఠశాల ప్రాంగణంలోని విద్యా సామాగ్రిని అమ్ముతున్నారని విశ్వసనీయ సమాచారం. ఇదే విషయంపై విద్యాధికారులను పలువురు మీడియా సోదరులు, విద్యార్థి సంఘాలు వివరణ కోరగా.. వారికి కూడా నోటీసులు పంపామని, వారికి ప్రభుత్వం నుండి ఇచ్చిన అనుమతి మేరకే విద్యా నిబంధనలు పాటించి హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పేరుతో కొనసాగించుకోవాల్సిందని తెలియజేశారు. మరోమారు ఈ పాఠశాలపై ప్రత్యేకమైన ఫిర్యాదులు అందితే మాత్రం.. ఈసారి కఠిన చర్యలు తప్పవని సూచనప్రాయంగా ఒకవైపు హెచ్చరిస్తూనే, చర్యలకు మాత్రం అటువైపుకు వెళ్లకపోవడంపై బహిరంగ మామూళ్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## ఎందుకోసం..

### ఆ నేషనల్ స్కూల్ అవార్డు :

హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ ప్రతాప్‌కి నేషనల్ స్కూల్ అవార్డు ఎందుకోసం ఇచ్చారో.. ఎందరికో అర్థంకాక తలలు పట్టుకుంటున్నారట. పాఠశాల ప్రారంభంలోనే రైతులను బడుగు బలహీన వర్గాలను హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అనే పేరును దాచి.. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ అంటూ.. నిన్న మొన్నటి వరకు సోషల్ మీడియాలో బాగా ప్రచారం చేసుకుని అన్ని వర్గాలను మోసం చేసి పాఠశాలను ముందుకు తీసుకెళ్లినందుకా ? ఆ పాఠశాలలో హాస్టల్ నిర్వాహణకు అనుమతి లేకున్నా నిర్వహిస్తున్నందుకా ? పాఠశాల ప్రాంగణంలోనే విద్యా నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య సామాగ్రిని అత్యధిక ధరలకు అమ్ముతున్నందుకా ? నిబంధనలకు విరుద్ధంగా అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నందుకా? పాఠశాలలో 25శాతం బడుగు బలహీన వర్గాలకు ఉచిత సీట్లు ఇవ్వకుండా.. అవి కూడా అమ్ముకుంటున్నందుకా ? అసలు ఎందుకు ఇచ్చారు ఆయనకి ఆ నేషనల్ స్కూల్ అవార్డు ? అని పలువురు పలు పలు విధాలుగా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు.. కొందరు నేతల సమక్షంలో చర్చించుకోవడం **'అనంత సూర్య'** కంటపడింది.

# ఇన్ఫోసిస్ -రెడ్స్ సహకారంతో రైతులకు శిక్షణ,



- వ్యవసాయ సామగ్రి పంపిణీ
- వ్యవసాయ అటవీ అభివృద్ధిపై అవగాహన
- 7 గ్రామాల రైతులకు ప్రత్యేక శిక్షణ

అనంతపురం, జూలై 2  అనంత సూర్య :అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం కురుగుంట గ్రామంలో వ్యవసాయ అటవీ (అగ్రోఫారెస్ట్రీ), వాతావరణ మార్పులకు అనుగుణమైన వ్యవసాయ జీవనోపాధుల ప్రా-జెక్టు కింద రైతులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో, ఇన్ఫోసిస్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలంలోని ఏడు గ్రామాలకు చెందిన రైతులు, ముఖ్యంగా మహిళా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో రెడ్స్ డైరెక్టర్ భానుజా, సేట్రీస్ ప్రతినిధులు, బెంగళూరుకు చెందిన సాంకేతిక నిపుణులు రాహుల్, శివ, పవన్, లక్ష్మణ్, అనంతపురం హార్టికల్చర్ అధికారి రత్నకుమార్‌తో పాటు రెడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.రైతులకు మొక్కల నిర్వహణ, మనుగడ శాతాన్ని పెంచే పద్ధతులు, నేల సారాన్ని మెరుగుపరిచే సాంకేతికతలు, నేల పరీక్షల ప్రాముఖ్యత, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ఎస్ఎస్‌పీ)తో పాటు ఇతర పోషక ఎరువుల సరైన వినియోగంపై నిపుణులు శాస్త్రీయ అవగాహన కల్పించారు.



# రైతులను ఇబ్బంది పెట్టి భూములు తీసుకోవడం సరికాదు బిజెపి నేత ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి.





• స్వచ్ఛందంగా ఇచ్చే భూములనే సోలార్ పార్క్‌కు తీసుకోవాలి.

• రైతులు ఎవరు అధర్యపడవద్దు అండగా ఉంటామని హామీ ఇచ్చిన బీజేపీ నేత ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి.

నంబులపూలకుంట,జూలై 02, అనంత సూర్య :నంబులపూలకుంట మండలంలో ప్రతిపాదిత ప్రైవేట్ సోలార్ పార్క్ కోసం రైతుల భూముల సేకరణలో ఎలాంటి బలవంతపు చర్యలకు పాల్పడరాదని బీజేపీ సీనియర్ నాయకుడు, నెహ్రూ యువ కేంద్ర జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేసి భూములు తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించిన ఆయన, భూములు ఇవ్వాలా వద్దా అనేది పూర్తిగా రైతుల స్వచ్ఛంద నిర్ణయమని స్పష్టం చేశారు. గురువారం మండలంలోని మర్రికొమ్మదిన్నె, జౌకల గ్రామాల్లో పర్యటించిన ఆయన రైతులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నంబులపూలకుంట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు షేక్.బాబాబ్జాన్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, సోలార్ పార్క్ పేరుతో కొందరు ప్రైవేట్ కంపెనీ ప్రతినిధులు, దళారులు రైతులపై ఒత్తిడి తెస-్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కొందరు దళారులు భూ రికార్డులను తారుమారు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇందులో కొందరు అధికారుల పాత్ర కూడా ఉందని ఆరోపించారు. బోర్లు, మామిడి తోటలు ఉన్న భూముల విషయంలో కూడా రైతులకు హక్కులు లేవని కొందరు రెవెన్యూ సిబ్బంది బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహశీల్దార్ లక్ష్మమ్మకు వినతిపత్రం అందజేశారు. సోలార్ పార్క్ భూ సేకరణలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని,రైతుల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు.రైతుల సమస్యలను జిల్లా,రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రైతుల హక్కులకు భంగం కలిగించే ఎలాంటి చర్యలనైనా బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు షేక్. బాబాబ్జాన్,మండల కార్యదర్శి రమణ, సీనియర్ నాయకులు ఉత్తమ్ రెడ్డి,గురువారెడ్డి, రాష్ట్ర నాయకులు రొద్దం ఉత్తమ్ రెడ్డి,బూదిలి సుదర్శన్,జి. ఇంతియాజ్,మైనుద్దీన్, నందిశెట్టి బాబు,ఓబుల్ రెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నార

# జులై 14లోగా ఎస్ఐఆర్ పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

## నిర్లక్ష్యంపై కఠిన చర్యలు.. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పర్యవేక్షణకు ఆదేశాలు



అనంతపురం, జూలై 2 అనంత సూర్య :స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వేగవంతం చేసి ఈ నెల 14వ తేదీలోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం అర్బన్ పరిధిలోని నారాయణపురం పంచాయతీతో పాటు రాప్తాడు మండలం ప్రసన్నాయనపల్లి గ్రామ సచివాలయంలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ తీరును పరిశీలించిన కలెక్టర్, ప్రతి అర్హ ఓటరికి ఫారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్ల సమక్షంలోనే ఫారాలు నింపించాలని, పూరించిన ఫారాలను వెంటనే డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ పనుల్లో బీఎల్‌వోలతో పాటు ఇతర శాఖల సిబ్బందిని వినియోగించాలని, రోజువారీ పర్యవేక్షణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి హాజరును పరిశీలించాలని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బీఎల్ఏలు కూడా కార్యక్రమానికి సహకరించాలని కోరారు. రాప్తాడు మండలం ప్రసన్నాయనపల్లి గ్రామ సచివాలయంలో నిర్వహించిన తనిఖీలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ పురోగతిని సమీక్షించిన కలెక్టర్, ఎస్ఐఆర్ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రజా దర్బార్‌లో ప్రజల వినతులు స్వీకరించిన మంత్రి పయ్యావుల కేశవ్

## సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ



ఉరవకొండ, జూలై 2 అనంత సూర్య :ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం ఉరవకొండ మండలం కౌకుంట్ల గ్రామంలోని తన స్వగృహంలో "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో మంత్రి నేరుగా మాట్లాడి వారి సమస్యలు, వినతులను స్వీకరించారు. అందిన అర్జీలను పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల విశ్వాసం మరింత బలోపేతం అవుతుందని ఆయన అన్నారు.

# మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన




అనంతపురం, జూలై 02, అనంత సూర్య :బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, అనంతపురంలో నేడు "మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నివారణ" అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సేల్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ బి. హనుమంతు హాజరై విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం య-ువత శారీరక, మానసిక, సామాజిక జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని విద్యపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేస్తోందని, ఎన్‌డీపీఎస్ చట్టం కింద నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి నైతిక విలువలతో కూడిన జీవనం సాగించాలని, సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి డా. డి. వెంకటనారాయణ, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ చైర్మన్ డాక్టర్ కిషోర్ పల్లె మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతను అలవరుచుకొని మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని ఆకాంక్షించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది.

# పని రోజులు పెరిగాయి.. కూలీ పెరిగింది






## వీబీ జీ రామ్ జీ పథకం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత ఉపాధి హామీ కూలీలతో కలిసి పనిచేసిన ఎమ్మెల్యే సునీత

## కూలీలకు ఆత్మీయ పలకరింపు.. కొత్త పథకంపై సందేశం

## పథకం అమలులో రాజకీయాలు ఉండవన్న ఎమ్మెల్యే సునీత

అనంతపురం, జూలై 2 అనంత సూర్య : వీబీ జీ రామ్ జీ పథకం వలన కూలీలకు పనిరోజులు పెరిగాయని అలాగే వారికిచ్చే కూలీ కూడా పెరిగిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఉపాధి హామీ పథకంలో మార్పులు తెస్తూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వీబీ జీ రామ్ జీ కార్యక్రమం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. పథకం ప్రారంభం సందర్భంగా కనగానపల్లి మండలం దాదులూరు పంచాయతీ కుర్లపల్లి గ్రామంలో కూలీలతో సమావేశ-మయ్యారు. ఇటీవల కూలీలు చెక్ డ్యాం నిర్మాణం చేపట్టగా..అక్కడ వీబీ జీ రామ్ జీ పేరును పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఎమ్మెల్యే సునీత కూలీలతో కలిసి కాసేపు పనులు చేశారు. అనంతరం వారితో మాట్లాడుతూ ఎవరెవరు ఎన్ని రోజులు పని చేశారు.. ఎంత వేతనం వచ్చిందన్న అంశాల గురించి తెలుసుకున్నారు. ఆ తర్వాత రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో పథకం ప్రారంభాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. తిరుపతిలో కేంద్ర మంత్రివర్యులు చౌహాన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగాలను వీక్షించిన అనంతరం కూలీలు మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓతో పాటు అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని కూలీలకు మరింత చేరువచేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని మార్పులు చేస్తూ వీబీ జీ రామ్ జీ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా ఇవాల్టి నుంచి ఈ పథకం అమల్లోకి వచ్చిందన్నారు. గతంలో వంద రోజులు మాత్రమే ఉన్న పని దినాలను ఇప్పుడు 125 రోజులకు పెంచారన్నారు. మన రాష్ట్రంలో గతంలో 307 రూపాయలు కూలీ ఉండగా.. దానికి అదనంగా 5 రూపాయలు పెంచి 312 రూపాయలు చేశారన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇవ్వగా 10 శాతం రాష్ట్ర వాటా ఉండేది అన్నారు. అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం భరించాల్సి ఉంటుందన్నారు. 30 శాతం అదనంగా రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడినప్పటికీ ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. కూలీలంతా దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. కనీసం నాలుగు గంటల పాటు పనిచేసి పూర్తిస్థాయి కూలీ తీసుకోవాలన్నారు. గతంలో లాగా కూలీల విషయంలో రాజకీయాలు ఉండవన్నారు పనిచేసిన ప్రతి ఒక్కరికి డబ్బు జమవుతుందన్నారు. ఈ విషయంలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# జులై 1 నుంచి ఈ-ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్ విధానం అమలు

# నగదు రసీదులకు స్వస్తి.. చెక్‌పోస్టుల వద్ద డిజిటల్ చెల్లింపులే

## వ్యాపారులకు అవగాహన పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్



పుట్టపర్తి, జులై 2 అనంత సూర్య :రాష్ట్రవ్యాప్తంగా జులై 1 నుంచి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఈ-ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్ విధానం అమలులోకి వచ్చినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ విధానంపై వ్యాపారులు, రవాణాదారులకు అవగాహన కల్పించేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. ఇకపై మార్కెట్ కమిటీ చెక్‌పోస్టుల వద్ద మాన్యువల్ నగదు రసీదుల విధానం పూర్తిగా రద్దు చేయబడిందని, నగదు చెల్లింపులు స్వీకరించబోరని కలెక్టర్ తెలిపారు. సరుకు రవాణాకు ముందు వ్యాపారులు ఆన్‌లైన్‌లో ఈ-ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్ పొందాలని, చెక్‌పోస్టుల వద్ద పర్మిట్‌లోని క్యూఆర్ కోడ్ లేదా పర్మిట్ ఐడీ ద్వారా ధృవీకరణ అనంతరం వాహనాలను అనుమతిస్తారని పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా చెక్‌పోస్టుల వద్ద జాప్యం తగ్గి, రవాణా మరింత పారదర్శకంగా, వేగవంతంగా సాగుతుందని కలెక్టర్ చెప్పారు. ఈ-ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్‌కు సంబంధించి సందేహాల నివృత్తికి మార్కెటింగ్ శాఖ అధికారులు అందుబాటులో ఉంటారని జిల్లా అగ్రి ట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి సయ్యద్ హాఫీజుల్లా తెలిపారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405